# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.14.11.2024.

## <u>హత్యాప్రయత్నం కేసులో నిందితుల అరెస్ట్.</u>

ది.06.11.2024 తేదిన సాయంత్రం 04 గంటల 20 నిముషాలకు విజయవాడ సత్యనారాయణ పురం శివాలయం వీదిలో నివసిస్తున్న గండూరి ఉమా మహేశ్వర శాస్త్రి అను అతను సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ కు వచ్చి లక్ష్మి నగర్ భగత్ సింగ్ రోడ్డులో తన తల్లి పేరు మీద ఉన్న స్థలాన్ని పూనూరు గౌతం రెడ్డి తప్పుడు పత్రాలతో కబ్జా చేసి రేకుల షెడ్ ను నిర్మించాడని, ఈ విషయాన్ని 2017 సంవత్సరంలో తను అమెరికా నుండి వచ్చిన తరువాత గమనించి, సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దానిపై క్రిమినల్ కేసును నమోదు చేసినారని, ఆ స్థలంలో అక్రమంగా రేకుల షెడ్డు నిర్మించారని దాన్ని కూల్చివేయడానికి విజయవాడ మునిసిపల్ కమీషనర్ వారికీ కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, దీనిపై మునిసిపల్ కమీషనర్ వారు విచారించి ఆ స్థలం కబ్జాకు గురైందని తేల్చి, గౌతం రెడ్డి తయారు చేసిన ఫేక్ ఎస్సస్మెంట్ నెంబర్లను రద్దు చేసి, తన అమ్మగారి పేరు మీద మునిసిపల్ టాక్స్ ఎస్సస్మెంట్ కంటిన్యూ చేస్తూ టాక్స్ లను పే చేయమని ఆదేశాలు ఇచ్చారని, ఆ సమయంలో ఆ స్థలానికి గౌతం రెడ్డి తన భార్య పేరు మీద ఇచ్చిన బిల్డింగ్ ప్లాన్ ను కూడా మునిసిపల్ కమీషనర్ గారు నిలుపుదల చేసినారని, అంతేకాకుండా మునిసిపల్ కమీషనర్ గారు తన స్థలంలో ఉన్న రేకుల షెడ్డును కూల్చడానికి గౌతం రెడ్డికి నోటీసులను ఇచ్చినారని, దీనిపై గౌతం రెడ్డి హైకోర్టు ను ఆశ్రయించగా చట్టప్రకారం నడుచుకోవలసినది గా మునిసిపల్ కమీషనర్ గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, రెండవ సారి మునిసిపల్ కమీషనర్ గారు బిల్డింగ్ డిమాలిషన్ నోటిసు ఇవ్వగా, గౌతం రెడ్డి ఆమె భార్య పేరుమీద మరొక సారి హైకోర్టు ను ఆశ్రయించగా హైకోర్ట్ స్టేటస్ కోను అమలు చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అయితే 2019 లో వై.సి.పి. ప్రభుత్వం అధికారం లోనికి రాగా ఆ ప్రభుత్వంలో అతనికి ప్రభుత్వ పెద్దల అండదండలు ఉండటం వలన గౌతం రెడ్డి ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మెన్ గా నియమించబడటం వలన, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ లో వై.ఎస్.ఆర్.సి.పి. అధికారం లోనికి రావడం వలనను గౌతం రెడ్డి ప్రభుత్వం యొక్క అండతో 2023 లో నియమ నిభంధనలకు త్రిలోధకాలు ఇచ్చి కబ్జా చేసిన స్థలంలో రెండు బిల్డింగ్ ప్లాన్లను తీసుకుని అక్రమ నిర్మాణం చేసినాడని, దీంతో ఫిర్యాది సదరు అక్రమ నిర్మాణాలపై మునిసిపల్ కమీషనర్ గారికి, సి.ఎం. గారికి, ఇతర మంత్రులకు ఫిర్యాదు చేసినట్లు, ప్రెస్ వారిని కూడా పిలిపించి తనకు జరిగిన అన్యాయం గురించి తెలియజేయగా వారు ఆ విషయాన్ని పేపర్ వారు ముద్రించడం జరిగిందని, అదేవిధంగా సోషల్ మీడియాలో కూడా పోస్ట్ లను వీడియోలను పెట్టడం

జరిగిందని. హైకోర్టు లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, అలాగే ది.04.03.2024 తేదిన ఈటివి వారు వచ్చి తనను ఇంటర్వ్యూ చేస్తున్న సమయంలో తనకు జరిగిన అన్యాయం గురించి మీడియాకు తెలియజేస్తున్న సమయంలో గౌతం రెడ్డి అనుచరులు వచ్చి బలవంతంగా కెమెరాను లాక్కొని దౌర్జన్యం చేసారని, దీపావళి రోజున అనగా ది.31.10.2024 రాత్రి 8 గంటల సమయంలో గౌతం రెడ్డి అనుచరులు ఇద్దరు తన ఇంటిలోనికి ప్రవేశించి ఒంటరిగా ఉన్న తనపై దౌర్జన్యం చేసి బయభ్రాంతులకు గురిచేసినారని, ది.05.11.2024 తేదిన MBO యూ ట్యూబ్ చానెల్ ద్వారా తనకు జరిగిన అన్యాయాన్ని గౌతం రెడ్డి అరాచకాల గురించి వీడియో తయారు చేసి అప్లోడ్ చేసినాడని, దీంతో ది.06.11.2024 తేదిన, 31.10.2024 తేదిన దౌర్జన్యం చేసిన ఇద్దరు వ్యక్తులు మరియు మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి తన ఇంటిలోనికి ప్రవేశించి తనపై దాడి చేసి తన పీకపిసికి చంపబోయినట్లు, ఇంకో వ్యక్తి ఇష్టం వచ్చినట్లు కాళ్ళతో తంతూ మర్మాంగాలపై కూడా తన్నినట్లు, మరో వ్యక్తి చాకుతో తనను చంపుతానంటూ బెదిరించి తన వద్ద ఉన్న సెల్ ఫోన్ లాక్కొని, టేబుల్ పై ఉన్న పరుసు తీసుకున్నాడని, ఆ పర్సులో డబ్బులు ఉన్నాయని, టేబుల్ పై ఉన్న బ్యాగ్ ను తీసుకున్నాడని. అందులో ఆ స్థలం యొక్క ఒరిజినల్ పత్రాలను ఉన్నవి అని ఫిర్యాదు చేయడం జరిగింది.

సదరు ఫిర్యాదును సత్యనారాయణ పురం పోలీస్ వారు క్రైమ్ నెం.364/2024 U/s 309 (6), 109(2), 61(2), 49 BNS యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి ఇన్స్పెక్టర్ గారు దర్యాప్తు ప్రారంభించినారు. ఇన్స్పెక్టర్ గారు సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి విచారించడం జరిగింది. నేర స్థలంలో పరిసర ప్రాంతాలలోని సి.సి.కెమెరాలను పరిశీలించగా ది.31.10.2024 తేదిన రాత్రి 8 గంటల 49 నిముషాలకు ఇద్దరు వ్యక్తులు నడుచుకుంటూ వచ్చి ఫిర్యాది ఇంటిలోకి వెళ్లినారు. మరో ఇద్దరువ్యక్తులు యక్టివాపై వచ్చి ఫిర్యాది ఇంటి బయట అటు ఇటు తిరుగుతూ ఉన్నారు. కొద్ది సేపటికి ఫిర్యాది ఇంటిలో నుండి బయటకు వచ్చి శివాలయం వైపు వెళ్ళిపోయారు. బైక్ పై ఉన్న వారు ఫుడ్ జంక్షన్ వైపు వెళ్ళిపోయినారు.

ది.06.11.2024 తేదిన మధ్యాహ్నం12 .30 గంటల సమయంలో ఏపీ 16 EX 4023 బజాజ్ ప్లాటినా బైక్ మీద వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఫిర్యాది ఇంటికి దగ్గరలో ఉన్న మెకానిక్ షాప్ నుంచి ఫిర్యాది ఇంటివైపు గమనిస్తూ ఉన్నారు. అదేసమయంలో మరో ఇద్దరు వ్యక్తులు ఫుడ్ జంక్షన్ వైపు నుండి నడుచుకుంటూ వచ్చినారు. వారు నలుగురు ఫిర్యాది ఇంటి గోడ దూకి లోనికి వెళ్ళినారు. మధ్యాహ్నం 01 గంటా 03 నిముషాలకు పరిగెట్టుకుంటూ గోడ దూకి ముగ్గురు వ్యక్తులు ఫుడ్ కోర్ట్ వైపు ఒక వ్యక్తి శివాలయం వైపు పారిపోయినారు. ఆ ముగ్గురు వ్యక్తులు బి.ఆర్.టి.ఎస్.లో పార్క్ చేసి ఉన్న AP 21 BF 5355 తెలుపు రంగు హొూండా జాజ్ కారు ఎక్కి వెళ్ళిపోయినారు. మెకానిక్ షాప్ వద్ద ఉన్న మోటార్ సైకిల్ ను సాయంత్రం తీసుకువెళ్ళినాడు.

ఏపీ 16 EX 4023 బైక్ మరియు AP 21 BF 5355 కార్ల రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించగా బైక్  జగ్గయ్య పేటకు చెందిన పృధ్వీరాజ్ S/o. కోటేశ్వర రావు, డోర్.నెం.3-15, వైరా రోడ్డు, జగ్గయ్య పేట, కృష్ణా పేరున రిజిస్టర్ అయి ఉన్నది. ఇతను అడ్వకేటు. కారు గుంటూరుకు చెందిన వెంకటేశ్వర రాజు, S/o.నరసరాజు,  డోర్.నెం.3-269,ఖాజీ పాలెం, గుంటూరు పేరున రిజిస్టర్ అయి ఉన్నది. కారు ఓనర్ వెంకటేశ్వర రాజు రెండు సంవత్సరాల క్రితం చనిపోయినాడు. అతని భార్యను విచారించగా కారును ముత్యాలంపాడు కు చెందిన మురళీధర్ రాజుకు అమ్మేసినట్లు చెప్పినారు. మురళీధర్ రాజుని విచారించగా కారును తాను వెంకటేశ్వర రాజు భార్య నుండి కొనుగోలు చేసినట్లు ఆరు నెలల క్రితం సనత్ నగర్ కు చెందిన  బిత్ర పురుషోత్తమ రావు, s/o. ధనరాజు, కు అమ్మినట్లు తెలియజేసినాడు. బిత్ర పురుషోత్తం గురించి విచారించగా పురుషోత్తం బి.ఎల్. సెకండ్ ఇయర్ చదువుతున్నట్లు తెలిసింది. గౌతం రెడ్డి ఆఫీస్ లో ఉంటాడని, బిత్ర పురుషోత్తం పూనూరు గౌతం రెడ్డితో న్యాయ వ్యవహారాలు నిర్వహించేవారు అని తెలిసింది. సెల్ ఫోన్ కాల్ డేటా ఆధారంగా చిల్లకల్లు గ్రామానికి చెందిన గడ్డం వినోద్ ను అనుమానితుడిగా గుర్తించడం జరిగింది. ఈ రోజు ది.13.11.2024 ఉదయం 3 గంటల సమయంలో విజయవాడ రైల్వే స్టేషన్ సమీపంలోని కాల్ టాక్స్ రోడ్డులో  గడ్డం వినోద్, తాళ్లూరి గణేష్, దేవళ్ల వంశీ, అశోక్‌కుమార్ లు ను అదుపులోనికి తీసుకుని విచారించగా, విచారణలో తాము ది.31.10.2024 తేదిన ఫిర్యాది ఇంటికి వెళ్లి బెదిరించినట్లు దౌర్జన్యం చేసినట్లు చెప్పినాడు. ది.6.11.2024 మరలా నలుగురం ఫిర్యాది ఇంటికి వెళ్లి ఫిర్యాధిని నలుగురు కొట్టినట్లు, పీక పిసికి చంపడానికి ప్రయత్నించగా అతను గట్టిగా అరవడంతో బయపడి పారిపోతూ ఫిర్యాది దగ్గర ఉన్న సెల్ ఫోన్ లాక్కొని, టేబుల్ పై ఉన్న పరుసును, బ్యాగ్ ను తీసుకుని పారిపోయినట్లు చెప్పినారు.

ఈ కేసులో విచారణలో నిందితులు చెప్పిన దానిని బట్టి పూనూరు గౌతం రెడ్డి తను కబ్జా చేసిన స్థలం తనకు చెందకుండా ఫిర్యాధి మునిసిపల్ కార్పొరేషన్,  పోలీస్, లకు ఫిర్యాదులు చేస్తూ, సోషల్ మీడియాలో విడియోల రూపంలో పేపర్లలో తనకు వ్యతిరేకంగా కధనాలు రాయిస్తూ తనను పబ్లిక్ లో కించపరుస్తూ తన గౌరవ మర్యాదలకు భంగం కలిగే విధంగా చేస్తున్న ఫిర్యాధిని ఏదైనా చేయాలని తన డ్రైవర్ అయిన శ్రీను @ బండ శ్రీనుకి చెప్పగా శ్రీను తనతోపాటు ఆఫీస్ లో ఉంటున్న పురుషోత్తం, పృధ్వీరాజులకు చెప్పగా పృధ్వీరాజు తన మిత్రుడైన చిల్లకల్లు గ్రామస్తుడు అయిన అనిల్ తో విషయం చెప్పి నలుగురు మనుషులను చూడమని చెప్పగా అనిల్ తన మిత్రుడు వినోద్ మరియు  తాళ్లూరి గణేష్, దేవళ్ల వంశీ, అశోక్‌కుమార్ లకు విషయం చెప్పి వారిని ఒప్పించారు. దీనికి  25 లక్షలు ఇస్తామని చెప్పినారు.

దాని ప్రకారం వీరు ది. 30.10.2024 తేదిన విజయవాడకు వచ్చి ఒక హొటల్ లో ఉండగా పురుషోత్తం, పృధ్వీరాజు, బండ శ్రీను హొటల్ కు వచ్చి గౌతం రెడ్డి తో బండ శ్రీను వీడియో కాల్

ద్వారా సదరు విషయంపై మాట్లాడించినట్లు తెలిసింది. మరుసటి రోజు ది. 31.10.2024 తేదిన ఫిర్యాధిని బెదిరించినట్లు, అయినా ఫిర్యాది మరొక విడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ది.6.11.2024 మరొకసారి నలుగురు ఫిర్యాది ఇంటికి వెళ్లి ఫిర్యాదిని కొట్టినట్లు, పీక పిసికి చంపడానికి ప్రయత్నించగా అతని అరుపులకు ఎవరైనా వస్తారేమో అనే భయంతో పారిపోతూ ఫిర్యాది సెల్ ఫోన్, పర్స్ మరియు బ్యాగ్ ను తీసుకుని పారిపోయినట్లు విచారణలో తెలిపారు.

ఈ క్రమంలో నిందితులైన నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి హత్యాయత్నానికి ఉపయోగించిన కత్తిని, రెండు సెల్ ఫోన్లను స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

**నిందితుల వివరాలు:**

1. జగ్గయ్య పేట మండలం, చిల్లకల్లుకు చెందిన గడ్డం వినోద్ @ చిన్ని @ DJ (25 సం)

2. జగ్గయ్య పేట మండలం, కాకా నగరానికి చెందిన తాలురి గణేష్ (19 సం)

3. జగ్గయ్య పేట మండలం, చాకలి బజార్ కి చెందిన దేవళ్ళ వంశి @ డ్యాన్సర్ (21 సం)

4. జగ్గయ్య పేట మండలం, కాగితాల బజార్ కి చెందిన ఉప్పతోల్ల అశోక్ కుమార్ (20 సం)

ఈ హత్యాయత్నానికి పధకం రచించడంలో కీలకంగా వ్యవహరించిన పూనూరు గౌతం రెడ్డి మరియు పధకం ఆచరణలో బాగంగా పైన తెలిపిన నిందితులతో ఒప్పందం కుదిర్చిన అనిల్, పృథ్వీరాజ్, బిట్ర పురుషోత్తం, బండ శ్రీనులను ఇంకా అరెస్ట్ చేయవలసి ఉన్నది. ప్రస్తుతం వారు పరారిలో ఉన్నట్లు తెలిసింది. వీరికోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. పై సంఘటన జరిగిన నేపధ్యంలో 2019 వ సంవత్సరంలో కూడా పైన తెలిపిన ఫిర్యదిపై దాడి జరిగినట్లు అప్పట్లో నమోదు చేయబడిన కేసును తాత్కాలికంగా ముద్దాయిలను కనిపెట్టడం వీలుపడలేదని మూసినట్లు ఉత్తర్వులు ఇచ్చిన కేసును కూడా తదుపరి విచారణ నిమిత్తం సదరు కేసును తిరిగి పరిశీలించడం కోసం తెరవడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సంఘటన నేపధ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా పై కేసులలో ప్రధాన నిందితుడిగా ఉన్న పూనురి గౌతం రెడ్డి పై మరలా రౌడీ షీట్, పి.డి.యాక్ట్ చట్టాలను ప్రయోగించడానికి ఉన్నతాధికారులతో సమీక్షించి త్వరలో తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

పూనూరు గౌతం రెడ్డి పై ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ లో 42 క్రిమినల్ కేసులు 1988 నుండి ఇప్పటి వరకు నమోదు కాబడినవి. రెండు హత్య కేసులు, రెండు హత్యాయత్నం కేసులు, ఒక డెకాయిటి కేసు, రెండు రాబరీ కేసులు, రెండు చీటింగ్ కేసులతోపాటు కొట్లాటలు, దౌర్జన్యం వంటి ఐ.పి.సి.కేసులు మరియు ప్రత్యేక చట్టాల క్రింద 34 కేసులు నమోదు చేయబడినవి.

సత్యనారాయణపురం లో-23, సూర్యారావుపేట లో - 8, అజిత్ సింగ్ నగర్ లో 4, వన్ టౌన్ లో 1, గవర్నర్ పేట లో 1, కృష్ణలంక లో 2, నున్న పోలీస్ స్టేషన్ లో 3 నమోదై ఉన్నవి. ఇతనిపై గతంలో రౌడీ షీట్ కూడా ఉండేది. ఈ యొక్క నేర చరిత్రకు రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకుని సెటిల్మెంటు చేయడం, ఆస్తులను కబ్జా చేయడం జరిగింది. రెవెన్యూ, మునిసిపల్, రిజిస్ట్రేషన్ మొదలగు ప్రభుత్వ వ్యవస్థలను తాను తన అనుచరులతో బెదిరించి అక్రమ మార్గాలలో ఆస్తులు సంపాదించడం జరిగింది.

ఈ విధంగానే ఫిర్యాదికి చెందిన స్థలాన్ని ఆక్రమించి అధికారుల వద్ద నుండి అనుమతులను పొంది అనుమతులకు భిన్నంగా బిల్డింగ్ కట్టినాడు. దీనిపై ఫిర్యాది బిల్డింగ్ పడవేయడానికి కోర్ట్ లో పిటిషన్ వేయగా ప్రస్తుతం ఆ కేసు విచారణ లో ఉన్నది. మరియు ఈ మధ్య కాలంలో ఫిర్యాది తనకు జరిగిన అన్యాయం గురించి సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టుల ను చూసి గౌతంరెడ్డి తన అనుచరుల ద్వారా కొంత మంది యువకులకు పెద్ద మొత్తంలో డబ్బును ఎరగా చూపించి దీపావళి రోజున ఫిర్యాది ఇంటికి పంపి తన స్థలం గురించి మరిచిపోవాలని, కోర్టులో కేసు వెనుకకు తీసుకోవాలని మరియు సోషల్ మీడియాలో పోస్టులను పెట్టవద్దని బెదిరించేలాగా చేయించాడు. అంతటితో ఆగకుండా మరల ఫిర్యాది తనకు జరిగిన అన్యాయంపై మరొకసారి సోషల్ మీడియాలో పోస్టులను పెట్టడంతో రెచ్చిపోయిన గౌతం రెడ్డి ది.06.11.2024 తేదినస సదరు యువకులను రెండు బైకులు మరియు ఒక కారుపై ఫిర్యాది ఇంటికి పంపి కొట్టించి, అతనిపై హత్యాప్రయత్నం చేయించినాడు.

దీని ద్వారా పోలీస్ వారు నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలకు తీసుకోవడం జరుగుతుందని, క్రిమినల్ కేసుల విషయంలో పోలీసులకు ఎవరిపట్ల పత్యేక అభిమానం గాని, ఎవరిపట్ల ద్వేషం గాని లేదా పక్షపాతం గాని ఉండదని కేవలం సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించడం కోసం మరియు బాధితులకు తగు రక్షణ కలిపించడం కోసం సంబంధిత వ్యక్తులపై కఠినం గా వ్యవహరించడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

* * *